# ప్రెస్ నోట్

నగర పోలీసు కమిషనర్ శ్రీ S.V. రాజ శేఖర బాబు I.P.S గారి ఆదేశాల మేరకు నగరంలో శాంతి భద్రతలు సమర్ధవంతంగా అమలు పర్చలనే కార్యక్రమంలో భాగంగా వెస్ట్ జోన్ లో స్పెషల్ డ్రైవ్ చేపట్టడం జరిగింది.

రౌడీ షీట్ లు, సస్పెక్ట్ షీట్ లు తెరిచిన వ్యక్తులపై నిఘా తో పాటు బహిరంగ ప్రదేశాలలో వారి కదలికల్ని అదుపు చేయడం ఈ స్పెషల్ డ్రైవ్ యొక్క ప్రాధమిక ఉద్దేశం.

CP గారు ఇటీవల కాలం లో నగరం లో యాంటీ నార్కోటిక్ సెల్ ఏర్పాటు చేసినప్పటి నుంచి మత్తు పదార్థాలు సేవించే ప్రాంతాలు నగరం లో గుర్తించి ఆ ప్రాంతాల్లో గస్తీని పటిష్టం చేశారు. ప్రత్యేకంగా యాంటీ నార్కోటిక్ ఈ-పహారా పేరు మీద బీట్లు అమలుపరుస్తున్నారు.

ప్రతీ పోలీసు స్టేషన్లో ఒకటి లేదా రెండు ప్రత్యేక బీట్లు గస్తీ తిరిగి మత్తు పదార్థాలు సేవించే వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారణ చేయడం జరుగుతున్నది. గత రెండు రోజుల నుండి ఈ విధంగా బీటు వ్యవస్థను పటిష్టంగా అమలు జరుపుతున్నారు.

దానితో పాటు గా బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం (open drinking) అదుపు చేయడం తో పాటు, వీళ్ళ లో నేరచరిత్ర కలిగిన వారిని గుర్తించడం, షీట్ లు తెరిచిన వారిని అదుపులో కి తీసుకురావడం ప్రధానంగా ఒక స్పెషల్ డ్రైవ్ అమలు చేస్తున్నారు. దీనిలో భాగంగా ACP, CI, SIలు సిబ్బంది రోడ్ల మీదకు రావడం విసిబుల్ పోలీసింగ్ అమలు చేయడం జరుగుతుంది. ఇందులో భాగంగానే ప్రతి రోజు సాయంత్రం 4 గంటల నుండి 11 గంటల మధ్య లో ఆకస్మిక తనిఖీలు చేస్తారు. లా అండ్ ఆర్డర్ సిబ్బంది తో పాటు గా క్యూ ఆర్ టీ ప్రత్యేక దళాలు, టాస్క్ ఫోర్స్ సిబ్బంది కలిసి ఈ విధమైన ఆకస్మిక తనిఖీలు చేపడతారు. ముఖ్యంగా ఆదివారం, ప్రత్యేక సెలవు రోజుల్లో ఈ తనిఖీలు ముమ్మరం చేస్తారు. వ్యక్తులను ఆదుపులోకి తీసుకొన్న తరువాత పోర్టబుల్ పబ్లిక్ అడ్రస్ సిస్టమ్ ద్వారా ఆయా ప్రాంతాల్లో తాగి రోడ్లమీదకు రావద్దు అని ఎనౌన్స్ మెంటు చేస్తారు.

నిన్న ఆదివారం కాబట్టి నగరంలో వెస్ట్, నార్త్ డివిజన్ల పరిధిలో ఈ విదమైన స్పెషల్ డ్రైవ్ చేపట్టడం జరిగింది. వెస్ట్ డిసిపి శ్రీ టి.హరికృష్ణ గారి ఆధ్వర్యంలో ఎసిపి నార్త్ శ్రీ రాజారావు గారు మరియు వెస్ట్ జోన్ పరిధిలోని ఏడు పోలీస్ స్టేషన్లో సుమారు 50 మంది పోలీసులు దీనిలో పాల్గొన్నారు. వన్ టౌన్, టూ టౌన్, భవానిపురం, ఇబ్రహీంపట్నం, సింగ్ నగర్, సత్యనారాయణపురం, నున్న పోలీస్ స్టేషన్ల పరిధిలోని 18 ప్రదేశాలు ముఖ్యంగా కుడళ్ళలోనూ, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి అక్కడికక్కడే సంచరించే వారిని, సుమారు 138 మందిని అదుపులోకి తీసుకొని నగర సాయుధ దళాల గ్రౌండ్ ఆవరణలోకి తీసుకువెళ్లారు. అక్కడ బ్రీత్ అనలైజర్ లో పరీక్షించారు. ఆ తర్వాత వీరికి కౌన్సిలింగ్ నిర్వహిస్తారు. ఆ తరువాత 97 మంది మీద ఓపెన్ డ్రింకింగ్ కేసులు ఆయా పోలీస్ స్టేషన్లలోపెట్టడం జరిగింది.

అంతే కాకుండా మద్యం సేవించిన వ్యక్తుల వివరాలు సేకరించి వారి ఇంటికి సమాచారం ఇవ్వడం జరుగుతుంది. ఆ విధంగా ఆయా వ్యక్తుల కుటుంబ సభ్యులకు తెలియపరచడం ద్వారా పోలీసు కౌన్సిలింగ్ తో పాటు కుటుంబ సభ్యులు కౌన్సిలింగ్ నిర్వహిస్తే, బహిరంగ ప్రదేశాల్లో ఆల్కహాల్ మత్తులో రోడ్లమీద తిరిగే వాళ్లను అదుపులోకి తీసుకురావడం జరుగుతుంది అని నగర పోలీసులు భావిస్తున్నారు.

ఈ స్పెషల్ డ్రైవ్ ఒక వారం పాటు కొనసాగించాలని సి.పి.. గారు భావిస్తున్నారు. ఈ స్పెషల్ డ్రైవ్ లో డీసీపి, శ్రీ టి. హరికృష్ణ గారితో పాటు ఏసిపి, శ్రీ రాజారావు గారు అన్ని పోలీస్ స్టేషన్ సిఐలు, ఎస్సైలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.